నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | నవంబర్ 15, 2024 | www.navatelangana.com

పరదేశి నాయుడు ధైర్యం పోలీసులకు స్ఫూర్తి : ఎస్పీ డీ. జానకి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



పరదేశి నాయుడు విధి నిర్వహణలో చూపించిన ధైర్యం ప్రతి పోలీసులకు స్ఫూర్తిదాయకమని ఎస్పీ డీ. జానకి అన్నారు. గురువారం పరదేశి నాయుడు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ పరదేశి నాయుడు పోలీసు కుటుంబానికి గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన ధైర్యం ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకం. ప్రతి ఒక్కరూ ఈ త్యాగాలను గౌరవించి సమాజంలో శాంతి స్థాపనలో తమ పాత్రను పోషించాలని సూచించారు.ఈ సంఘటనలో పాల్గొన్న ఇతర సిబ్బంది అమరవీరుల త్యాగాలకు గౌరవ సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సమాజంలో శాంతి, భద్రతను కాపాడటంలో పోలీసు అధికారుల పాత్ర, కష్టసాధ్యమైన బాధ్యతలను గుర్తు చేసుకున్నారు. ప్రజలకు పోలీసుల త్యాగాలను గుర్తుచేసి, పోలీసుల పట్ల గౌరవభావం పెంచే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ, సురేష్ కుమార్, వర్టికల్, సుదర్శన్, రమణా రెడ్డి, రుక్మిణి, మరియు ఇతర అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రంలోని రెయిన్బో పాఠశాల వారు గత వారం నిర్వహించిన రంగోత్సవం 2024 పోటీలలో ఎంపికైన విద్యార్థులకు గురువారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మమత మాట్లాడుతూ మేం నిర్వహించిన రంగోత్సవానికి 4,5,6 తరగతుల విద్యార్థులు 900 మంది, 7 8 9 తరగతుల విద్యార్థులు 700 మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో సీనియర్ జూనియర్ విభాగాలుగా విభ జించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు విద్యార్థులు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రముఖ న్యాయవాది వ్యక్తం జనార్దన్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందించినట్లు వెల్లడించారు. ఈ ఏడాది మాదిరిగానే వచ్చే ఏడాదిలో కూడా ఈ రంగోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం విద్యా ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బాలల దినోత్సవం పురస్కరించుకొని బుద్ధ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ వారు గురువారం హన్వాడ మండలంలో గోండ్యాల బుద్ధారం, పీర్లపగంట తండా కొనగట్టుపల్లి తిరుమలగిరి ప్రభుత్వ ప్రైమరీస్కూల్స్ విద్యార్థులకు చలికాలం దృష్టిలో ఉంచుకొని స్వెటర్లు, విద్యార్థులకు స్టడీ ,ఫుడ్ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. ఈ సంస్థ ద్వారా ఇదివరకే బుద్ధారం ప్రాథమిక పాఠశాలలో 40 స్టడీ బెంచీలు బహుకరించడం జరిగిందని, అలాగే గుండ్యాల ప్రాథమిక పాఠశాల యొక్క విద్యార్థులని దత్తత తీసుకొని విద్యకు సంబం ధించిన అవసరాల నిమిత్తం ప్రతినెల వారికి మెటీరియల్స్ తదితర సౌకర్యాలు అందించినట్లు తెలిపారు. బుద్ధిజాన్ని పంచాలని లక్ష్యంతో కులం, మతం , ప్రాంతాలు, వర్గాలకు అతీతంగా ఆర్థిక నిరుపేద విద్యార్థుల విద్యకు దూరమైన విద్యార్థులను స్కూళ్లకు రప్పించడం, నాణ్యమైన విద్య అందించడం సమాజాన్ని మెరుగు పరచాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని ఇంటర్నేషనల్ ఏషియా చాప్టర్ ఇంచార్జ్ వినరబుల్ చూమన్, హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు మాతాజీ ఉపెక్క, కార్యదర్శి మంత్రి బాలయ్య, ఇంచార్జ్ డాక్టర్ నాగయ్య, ప్రవీణ్ కుమార్, తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణయ్య, అరుణ కుమారి సంస్థ సభ్యులు శ్రీను, అశోక్ కుమార్ గోపాలకృష్ణ సుజాత బౌరా, ప్రతిభా రాణి, వద్ద రాకేష్, రామలింగం, భాస్కర్, వెంకట్ రాములు, అఖిల్, శేఖర్, తిరుమలయ్య పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకల్లో.. మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ - నవాబ్ పేట

నవాబుపేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి, షాద్ నగర్‌లో కొండాపూర్ మాజీ ఎంపీటీసీ దామోదర చారి నూతన గృహ ప్రవేశానికి మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, అభిమన్యు రెడ్డి హాజరై అక్కడ ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం షాద్ నగర్‌లో ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పెళ్లి వేడుక నవాబుపేట మండలంలోని మెట్టుగడ్డ తండాకు చెందిన మాన్ సింగ్ నాయక్ కూతురు వివావ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు , మాజీ ఎంపీపీ అనంతయ్య, మాజీ జడ్పీటీసీ రవిందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి , మెండె అంజయ్య, మెండె లక్ష్మయ్య , యాదయ్య యాదవ్ , ప్రతాప్ , బీ ఆర్ఎస్‌నాయకులు , గిరిజన నాయకులు లింబ్యా నాయక్ , ప్రేమ కూమార్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


భర్త వారసత్వ ఆస్తి హక్కు భార్యకు ఉంటుంది

- హైకోర్టు న్యాయవాది గోపాల్‌యాదవ్

నవతెలంగాణ - నవాబ్‌పేట

భర్త సంపాధించుకున్న వారసత్వ ఆస్తి హక్కు భార్యకు ఉంటుందని హైకోర్టు న్యాయవాది గోపాల్ యాదవ్ తెలిపారు. మండలంలోని దయా పంతులపల్లి గ్రామానికి చెందిన బంక బాలమ్మ భర్త కృష్ణయ్య నుంచి కొడుకు అంజనేయులుకు వచ్చిన ఆస్థిని తనకు వాటా ఇవ్వాలని హైకోర్టు ఆశ్రయించిన సందర్భంగా బంక బాలమ్మ తరఫున వాధించిన న్యాయవాది గోపాల్ యాదవ్ హైకోర్టులో బాలమ్మకు వచ్చే ఆస్థిని తనకు వచ్చేటట్లు వాదించాడు. కొడుకు అంజనేయులు చనిపోయారు కొడుకు పేరు మీద 5 ఎకరాల భూమి ఉంది తల్లీ కూడా వాటా ఇవ్వాలని అని తహసీల్దార్ కు పిటిషన్ దాఖలు చేసినా ఫలితం లేకపోయిందని హై కోర్టు న్యాయవాది గోపాల్ యాదవ్ కేసు ఫైల్ చేశారు. కేసు నెంబర్ డబ్లూపీ/ 31896/2024 గురువారం జడ్జీ భాస్కర్ రెడ్డి తల్లి కూడా వాటా ఉంటుందని ఆర్డర్ హైకోర్టు జడ్జీ కొడుకు వారసత్వ ఆస్తిలో భార్య, కుమారుడు , కుమార్తె తల్లి కూడా వాటా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చట్టానికి లోబడి పనిచేయడం లేదని చట్టాలు పటిష్టంగాఅమలు చేయాలనిబాధితులను ఆదుకోవాలని న్యాయవాది సూచించారు.

మార్చురీ ప్రహరీలో.. చెలరేగిన మంటలు



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల బాదేపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీ కాంపౌండ్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మార్చురీలో మృతదేహాలు నిల్వచేసే ఫ్రీజర్లు ఏసీలు విలువైన వస్తువులు ఉండగా కావాలని నిప్పు పెట్టారా లేదా ఆకతాయిల చేసిన పనా అని తెలియాల్సి ఉంది.

జాతీయ స్థాయి పోటీలకు వాగ్దేవి విద్యార్థి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలాలో జరిగే జాతీయస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి అదిత్ నారాయణ్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం ఎంపికైన విద్యార్థిని అభినం దించారు. ఆ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టులో మహబూబ్ నగర్ జిల్లా మా కళాశాల విద్యార్థి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని పట్టుదలతో విజయం సాధించాలనే తపనతో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయి టోర్నమెంట్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జీ పావని రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, నందన్ రెడ్డి , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ముందుకుసాగని .. జాతీయ రహదారి పనులు

- సోమశిల బ్రిడ్జీ భరత్‌మాలకు బ్రేక్
- ముందుకుసాగని సోమశిల సిద్ధేశ్వరం బ్రిడ్జీ పనులు
- ఎన్నికలకు ముందు హడావుడీగా శంకుస్థాపన

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



17 ఏళ్ల నుంచి నిరీక్షిస్తున్న సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జీ నిర్మాణం అవుతుందనుకున్న జిల్లా ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. సింగోటం జాతర సందర్భంగా పుట్టి మునిగి 61 మంది చనిపోయిన సందర్భంగా ఈ బ్రిడ్జీ నిర్మాణం చేయాలని పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేయగా ఎట్టకేలకు కేంద్రం తీసుకొచ్చిన భరత్‌మాల పథకంలో బాగంగా కొల్లా పూర్ నియోజవర్గం సోమశిల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల నియోజకవర్గం సమీపంలోని సిద్దేశ్వరం దగ్గర చేపట్ట దలిచిన బ్రిడ్జీ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. జాతీయ రహదారిలో నిర్మాణంలో బాగంగా వేస్తున్న నాగర్ కర్నూల్ బైపాస్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ముఖ్య ంగా భూసేకరణ జరగక పోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. సోమశిల ఐకాన్ బ్రిడ్జీతో పాటు రహదారి పనులుపూర్తి చేయాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.సోమశిల సిద్ధేశ్వరం బ్రిడ్జీ నిర్మాణం పూర్తయితే పక్క రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు దూరం తగ్గుతోంది. హైదరాబాద్, మహ బూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి వికారాబాద్ వంటి జిల్లాలు కర్నూల్‌కు తక్కువ సమయమే దూరం తగ్గడంతో సౌల భ్యంగా ఉంటుంది. కృష్ణానదిలో బోటు ప్రయాణం దానివల్ల జరిగే ప్రమాదాల నివారణ కోసం జాతీయ రహదారి ఏర్పాటుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భరత్‌మాల పథకంలో నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేసింది. గత ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరి వచ్చి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పైసా ఖర్చు కాలేదు ఇంచు పనులు జరగలేదు. నదిలో సర్వే చేసి వదలేశారు. బ్రిడ్జీతో కలిపి రెండు రాష్ట్రాలను కలిపే రహదారి 182 కిలో మీటర్లు ఉంటుంది. మొదట కల్వకుర్తి దగ్గర కొట్ర గేటు 76-0 మైలు రాయి నుంచి నాలుగు లైన్ల రహదారి మొదలవుతోంది. అక్కడ 600 మీటర్లు రోడ్డుమీద వచ్చి కుడ వైపునకు మల్లుతోంది. కల్వకుర్తి మసమ్మ నుంచి తర్నికల్ 10.50 కిమీ వరకు నిర్మాణం చేపడతారు. ఆతర్వాత రోడ్డు మీదనే నిర్మాణం జరుగుతోంది. కల్వకుర్తిలో 10 కిలో మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 11కిమీ కొల్లాపూర్‌లో 4 కిలో మీటర్లు బైపాస్ పనులు జరగాలి. భూసేకరణ జరగక పోవడం వల్ల నాగర్‌కర్నూల్‌లో జాతీయ రహదారి పనులు ముందుకు సాగడం లేదు. మొదటి ప్యాకేజీ కొల్లాపూర్ పట్టణం దాటాక ఉంటుంది. పనులు జరుగుతున్నాయి. ఇక రెండో ప్యాకేజీ టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మోడో ప్యాకజీ పనులు కల్వకుర్తి అప్రోచ్ పనులు కొనసాగుతున్నాయి. ఇక నాలుగు ఐదు ప్యాకేజీలు ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగాల్సి ఉంది. ప్యాకేజీ ఒకటిలో 401 కోట్లకు 50 శాతం పనులు పూర్తయ్యాయి. నాగర్‌కర్నూల్ దగ్గర జరగాల్సిన పనులు కోర్టు కేసు వల్ల ఆగిపోయాయి. కల్వకుర్తి ఆర్డీఓ పరిధిలో 20 కిలోమీటర్లు పర్యవేక్షణ చేస్తారు. కల్వకుర్తిలో 44.8 హె క్టార్ల భూసేకరణ చేశారు. నాగర్‌కర్నూల్‌లో 66.3, కొల్లాపూర్‌లో 16.3 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉండగా నాగర్‌కర్నూల్‌లో ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయి.నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం దగ్గర మొదలయ్యే బ్రిడ్జీ నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల వంకు ఉంటుంది. బ్రిడ్జీ కోసం భరతమాల పథకంలో బాగంగా రూ. 1200 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. జాతీయ రహదారికోసం మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి చేయాల్సి ఉంది. సోమశిల దగ్గర ఐకాన్ బ్రిడ్జీ నిర్మాణం చేపడితే.. కృష్ణానదికి పర్యాటకుల సందడి పెరుగుతోంది. నల్లమల అడవిలో వెలుగులు విరజిమ్ముతాయి. అనేక ప్రాంతాల నుంచి యాత్రికులు వచ్చి సేద తీరుతారు. లక్ష్యం గొప్పదయినా.. కేంద్ర ప్రభుత్వ ర్లక్ష్యం వల్ల పనులు జరగడం లేదు. ఇప్పటివరకు బ్రిడ్జీ కోసం డీపీఆర్ సిద్దం కాలేదు. పనుల కోసం సర్వే జరగడం లేదు. జాతీయ రహదారి 50 శాతం పూర్తయ్యింది. వచ్చే ఏడాది జులై కల్లా పూర్తి చేయాల్సిన ఈ ప్రాజెక్టు మరో రెండేళ్లయినా పనులు పూర్తయ్యే అవకాశాలు లేవని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ రహదారి 1,2,3 ప్యాకేజీ పనులు జరుగుతున్నాయి...

మొత్తం ఐదు ప్యాకేజీలు ఉన్న ఈ పనుల్లో ఏపీలో రెండు తెలంగాణలో మూడు పనులు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో ఉండే బైపాస్‌లో కోర్టు కేసు వల్ల పనులు ఆగిపోయాయి. మిగితా ఒకటి మూడు పనులు 70 శాతం పూర్తయ్యాయి. బ్రిడ్జీ పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పనులు పూర్తవడానికి కృషి చేస్తున్నాం.

- రమేష్, ఈఈ జాతీయ రహదారుల శాఖ







చదువుతో పాటు.. ఆరోగ్యం, లైఫ్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



చదువు తో పాటు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అన్ని విషయాలపై విజ్ఞాన సముపార్జన పెంచు కోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్దులు శాఖ ఆధ్వ ర్యంలో గురువారం జాతీయ బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ విజయేందిర బోయి జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం హర్షణీయం అన్నారు. పిల్లలు పాఠశాలలో పాఠ్య పుస్తకాలతో పాటు మన చుట్టూ ప్రపంచంలో జరుగుతున్న శాస్త్ర ,సాంకేతిక,సమకాలీన అంశాలపై విజ్ఞాన సముపార్జన కు ఇతర పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. పిల్లలు చదువు తో శారీరక ఆరోగ్యం కలిగి ఉండాలంటే యోగా, క్రీడలలో పాల్గొనాలని అన్నారు. నేటి బాలలు రేపటి భావి భారత పౌరులు గా ఉన్నత చదువులు చదువుకొని జీవితం లో వివిధ రంగాలలో స్థిర పడాలని అన్నారు. ఇందుకు. క్రమశిక్షణ కలిగిన జీవన శైలి అలవర్చు కోవాలని, చదువు,ఆరోగ్యం కు ప్రాధాన్యత నిస్తూ తెలుగు భాషతో పాటు,ఆంగ్లం,హిందీ భాషలు నేర్చుకోవాలని, లైఫ్ స్కిల్స్ , కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు.బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమం కు బాలల హక్కుల కమిషన్, జువైనల్ సంక్షేమ బోర్డు,మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నట్లు తెలిపారు . బాలలు ఎలాంటి సమస్యలు ఎదురైనా చైల్డ్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం చేస్తారని అన్నారు. ఈ సమావేశం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ శ్రీ నయుముద్దీన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్స్ , జువెనైల్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్ శ్రీమతి గ్రెస్సి ,రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతి రావు జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం ,బి.సి.సంక్షేమ అధికారిణి ఇందిర,డీ.పీ.ఆర్. ఓ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రా,సర్వ శిక్షణా అభియాన్ , బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ చేసిన సేవలు ఎనలేనివి..
- డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్



మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జహహర్ లాల్ నెహ్రూ జయంతి నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను రూపొందించినట్లు గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయ కులు అజ్మత్అలీ, అవేజ్ అహ్మద్, ఫకృద్దీన్, బాల స్వామి, అక్బర్, ఖాదర్, బాలస్వామి, ఫహీం, తాహెర్, బాబుమియా, షాఫైసల్ పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ - నవాబ్ పేట



మండలంలోని కాకర్ల పహాడ్ గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం మహిళా గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని సరసమైన ధర వస్తుందని తెలిపారు. దళారులకు ధాన్యం అమ్మితే ఎన్నో రకాలుగా మోసం చేసి నిండా ముం చుతారని అన్నారు. సన్నవడ్లకు రూ. 500లు బోనస్ సహా ఇస్తామని చెప్పారు.కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు , గ్రామ నాయకులు మైనోద్దీన్ , పాశం నరేందర్, నర్సింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ - జడ్చర్ల

మండలంలోని పోలెపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్ ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరుతూ రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే రైతులు లబ్ది పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి సుధాకర్ రెడ్డి, కిష్టారం గోపాల్ రెడ్డి, గ్రామస్తులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయానికి .. వినియోగదారులు సహకరించాలి

- ఏఈ సంతోష్

నవతెలంగాణ - నవాబ్‌పేట

విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ సంతోష్ కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లు అయిన కొల్లూరు సబ్ స్టేషన్ లలో గల చౌడూర్ ఫీడర్ ,ఇప్పటూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఇప్పటూర్ ఫీడర్,తీగలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకర్ల పహాడ్ ఫీడర్ లకు ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, నవాబు పేట వ్యవసాయ ఫీడర్, తీగలపల్లి ఫీడర్, 02:00 గంటల నుంచి 06:00 గంటల వరకు మధ్యాహ్నం తీగల పల్లి ఫీడర్, నవాబ్ పేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గురుకుంట ఫీడర్, చెన్నారెడ్డి పల్లి ఫిడర్ 02:00 గంటల నుంచి 06:00 వరకు మరమ్మతుల కారణంగా కరెంట్ నిలిపి వేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ సంతోష్ తెలిపారు.విద్యుత్ మరమ్మతుల కోసం అంతరాయం ఉంటుందని, గ్రామ ప్రజలు , విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి .. నిండు ప్రాణం బలి

నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని చిన్న రేవెల్లి గ్రామంలో అప్పటివరకు కండ్ల ముందు విధులు నిర్వహించిన భవన కార్మికుడు విద్యుత్ తీగలకు బలైన విషాద ఘటన బాలానగర్ మండలం చిన్న రేవల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం చిన్న రేవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చేలుక తండాకు చెందిన గణ్యా నాయక్ (53) వ్యవసాయ పనులతో పాటు భవన కార్మికుడిగా ఉపాధి పొందుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలోని చిన్న రేవల్లి గ్రామంలోని మెయిన్ రోడ్ లో ఓ ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాకు గురయ్యాడు. ఈ ప్రమాదంలో గన్యా నాయక్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామంలోని మెయిన్ రోడ్డు మీదుగా, నివాసాలకు దగ్గరగా 11 కేవీ విద్యుత్ తీగలను ఏర్పాటు చేయడం వల్లనే ప్రమాదం చోటు చోటు చేసుకుందని, విద్యుత్ శాఖ నిర్లక్ష్యా నికి కుటుంబ పెద్ద బలయాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపి ంచారు. మృతికి కారకులైన విద్య శాఖ అధికారులు, ప్రజల రక్షణను విస్మరించి తమ వ్యాపార రంగాల కోసం నిబంధనలకు విరుద్ధంగా 11 కెవి విద్యుత్ తీగల ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫామ్ ల యజ మానులు భూసాని శ్రీనివాస్, మో హన్ రెడ్డి లపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే రాజా పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే నివాసాలకు దగ్గ రగా, వాహనాల రాకపోకలకు అంత రాయం కలిగే విధంగా 11కేవీ విద్యుత్ తీగల ఏర్పాటు చేశారని, గతంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు వ్యక్తులు చని పోయా రని గ్రామ స్తులు తెలిపారు. ఇప్పటికైనా వి ద్యుత్ శాఖ అధికారులు స్పం దించి ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యు త్ తీగ లను గ్రామానికి దూర ంగా వేయాలని డిమాండ్ చేస్తు న్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యు త్ తీగలను తొలగి ంచకుంటే గ్రా మంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్: ఎస్సై రాణి



నవతెలంగాణ- వీపనగండ్ల

కష్టపడి చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై రాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతి నిర్మా ణం కోసం నేటి బాలలే రేపటి పౌరులు కావలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. విద్యార్థులు పౌష్టికాహా రం తీసుకొని ఆరోగ్యంగా ఉన్నప్పుడే భవిష్యత్‌లో ఏదైనా సాధించవచ్చన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఆటా పాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.రాముడు యాదవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు సరికాదు



నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయడం సరికాదని వనపర్తి జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు అన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ రెవెన్యూ, పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఐడీ ఓసీ ఆవరణలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కలెక్టర్‌పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చాలి

- సమయానుసారంగా టీకాలు వేయించాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

పుట్టిన బిడ్డకు సమయానుసారంగా అన్ని టీకాలు వేయించి జిల్లాను ఆరోగ్య వంతమైన జిల్లాగా మార్చాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకొనే బాలల దినోత్సవం, ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నర్సింగాయపల్లి వద్ద ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య, జిల్లా సంక్షేమ శాఖ ద్వారా నిర్వ హించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నేడు భారత దేశం పోలియో రహిత దేశంగా మారడానికి ప్రధాన కారణం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయడమేనన్నారు. పిల్లలకు పోలి యోతో పాటు ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుండి కాపా డుందుకు సకాలంలో టీకాలు వేయించడం వల్ల వారిని ఆరోగ్యవంతులుగా మార్చవచ్చన్నారు. నిమోనియా వ్యాధి నివారణ టీకా ఖరీదైనా ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో పిల్లలకు టీకా ఉచితంగా ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోందన్నారు. ప్రతి రోజూ కొద్దిపాటి వ్యాయామం చేసుకొని ఆరోగ్యవంత మైన ఆహారపు అలవాట్లు చేసుకుంటే మధుమేహాన్ని నివారించ వచ్చన్నారు. జిల్లాలో మధుమేహం వ్యాధి నివార కోసం వైద్య సిబ్బంది ఇంటిటికీ వెళ్లి 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ మధుమేహ పరీక్షలు నిర్వహించే కార్యక్రమం కొనసాగుతుందని త్వరలో వ్యాధి గ్రస్తులకు చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు. అనంతరం సాంస్ అనే ఊపిరితిత్తుల వ్యాధి అవగాహన పోస్టర్‌ను వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. తాను కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఓపీ బయట పెట్టించానన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే గర్భిణులు, బాలింతల కోసం బెంచ్‌లు, లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రిలో సరిపడ మరుగుదొడ్లు, ఎదుగుదల లేని పిల్లలకు ప్రత్యేకంగా వైద్యం అందించేందుకు ఎన్ఆర్‌సీ కేంద్రం ఏర్పాటు చేయించి నందుకు వైద్య సిబ్బంది కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మధుమేహ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి కంటి ఆపరేషన్ థియేటర్లో అన్ని పరికరాలు పెట్టించి త్వరలో ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, రాంచందర్ రావు, పరిమళ, మెడికల్ ఆఫీసర్, వైద్యులు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పల్లికి గిట్టుబాటు ధర ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

మార్కెట్‌కు పల్లీ తెచ్చిన ప్రతి రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఎం.డీ జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్‌ను గురువారం రైతు సంఘం నాయకులు సందర్శించి రైతులు తెచ్చిన పల్లీని పరిశీలిచి ధరలపై మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులతో చర్చించారు. అనంతరం జబ్బార్ మాట్లాడుతూ వనపర్తి వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన పల్లికి గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. మార్కెట్‌కు రైతులు వడ్లు తీసుకువచ్చి సుమారు వారం రోజులు అవుతున్నా ఐకేపీ, మెప్మా, సింగిల్ విండో వారు కాంటా చేయక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై కొనుగుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడితే సన్న వడ్లను కొనవద్దు, లావు వడ్లను కొనమని అధికారులు చెప్పారని చెప్తున్నారన్నారు. కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి వచ్చిన వడ్లను సన్నవి లావువి అనకుండా అన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వాతావరణం మేఘవృతం కావడంతో వర్షాలు వచ్చే పరిస్థితి ఉన్నందున ధాన్యం తడిచి రైతులు నష్టపోతే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. మార్కెట్‌కు వచ్చిన పల్లికి సరైన రేటు ఇవ్వాలని, రైతుల నుండి కొనుగోలు చేసిన ప్రతి పంటకు తకుపట్టి ఇవ్వాలని, మార్కెట్ వారు కమిషన్ రూ.3 కాకుండా 75 పైసలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చాటకూలిల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, రైతులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన యూ త్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డికోపుల మహేష్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల సమయంలో రంగారెడ్డి జిల్లాలో యూత్ డిక్లరేషన్ ను ప్రకటించిందని, అందులో ఐదు అంశాలు ఉన్న ఏ ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం మారుతే ఉద్యోగాలు వస్తాయని ఎన్నో ఆశలతో ఉన్న యువతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్నా ప్రభుత్వాలు మాత్రం సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా యూత్ డిక్లరేషన్‌లో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్డుసేఫ్టీపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మోడల్ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీఐ వాసుదేవరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలన్నారు. అలాగే పాఠశాలకు వచ్చేటప్పుడు విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని, మైనర్లు వాహనాల నడపరాదని, బస్సుల్లో ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, ప్రిన్సిపాల్ చిన్నయ్య, పీఈటీ కమలాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-వీపనగండ్ల



మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో మండల మహిళా సమైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఏపీఎం బుచ్చన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అక్షరాలు సుశీల, కార్యదర్శి చెన్నమ్మ, శారద, హైమావతి, సీసీ మాధవస్వామి, వీవోఏ రామస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పర్యవేక్షకులకు శిక్షణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఆరోగ్య పర్యవేక్షకులకు గురువారం సర్వలెన్స్ ఆఫీసర్ డాక్టర్ అజార్ ఆధ్వర్యంలో ఇమ్యునైజేషన్‌పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, పరిపాలన అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్రరావు, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ టీకాలు అందించే తీరును సూక్ష్మ ప్రణాళిక ద్వారా అంచనా వేయబడునని, 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ వాయిస్ ప్రకారం టీకాలు అందినాయ లేదా సేకరించాలని, ఆశ కార్యకర్త సందర్శించి డాటాను సేకరించాలని, సర్వేలెన్సు కార్యక్రమం నిర్వహించి అనుమానిత పోలియో వంటి కేసులను గుర్తించుటకు ఉధృతంగా చర్యలు గైకోనాలని వారు సూచించారు. శని,బుధవారాల్లో గర్భ వతులకు సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ టీకాలు విధిగా అందజేయాలని వారు సూచించారు.

బాధితుడికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన కుర్వ రాజు మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలు సుకున్న అజ్జకోలు మాజీ సర్పంచ్ వాకిట సత్యం స్థానిక నాయకులతో కలిసి రాజును గురువారం పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వారి వెంట డైరెక్టర్ కుర్వ నరసింహులు, మాజీ కో ఆర్డినేటర్ రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి పట్టణం ఆరోవార్డుకు చెందిన శ్రీనివాసరాజుకు మెరుగైన వైద్యం కోసం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్, వన పర్తి జిల్లా కాంగ్రెస్ మీడి యా సెల్ కన్వీనర్ చంద్రమౌళి, ఆరిఫ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ -మదనపురం

మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొలు తదితర గ్రామాల్లో గురువారం దేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి సంద ర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తకాలు చదవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దుప్పల్లి భారతి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ.ఖాజా మైనొద్దీన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: మండల కేంద్రంలోని మాంటిస్సోరి ప్లే వే స్కూల్ లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డి.రాజేందర్‌గౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూకు ఘన నివాళి

వనపర్తి: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ హాజ రై నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు సత్యం సాగర్, లక్ష్మీ రవి యాదవ్, జయసుధ మధు గౌడ్, సత్యమ్మ శరవంద, భువనేశ్వరి శ్యామ్, చంద్రకళ ఎల్‌ఐసి కృష్ణ , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, నాయకులు ఎండి.రహీం, ద్యారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో చాచా నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల, అంగన్వాడి టీచర్ ఈశ్వరమ్మ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిలీల, ఉమా చిన్నారులకు ఆట వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధా, ఈశ్వరమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.



మదనపురంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిన్నారులు



పెబ్బేరు మాంటిసోరి పాఠశాలలో చిన్నారుల నృత్యం



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిన్నారులకు ఆటవస్తువులు అందజేస్తున్న ఐద్వా నాయకులు

గురుకుల కళాశాల ఆకస్మిక తనిఖీ

- రాత్రి అక్కడే బస చేసిన కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-మదనాపురం

మదనపురం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా అధికారులతో కలిసి వచ్చిన కలెక్టర్ గురుకుల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో విద్య, వైద్యం, భోజనం మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని సవసతులు కల్పించాలని ప్రిన్సిపల్ పరమేశ్వర్‌కు సూచించారు. రాత్రికి అక్కడే బస చేసిన కలెక్టర్ సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, తాసీల్దార్ అబ్రహాం లింకన్ ఉన్నారు.

భావి భారత నిర్మాతలు విద్యార్థులే

- ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు

మన దేశ భావి భారత నిర్మతలు విద్యార్థులే అని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం, బాలల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువు కున్నానన్నారు. చదువు ద్వారనే ఉన్నతస్థాయికి ఎదుగుతామన్నారు. తల్లిదండ్రులు తమ్మ పిల్లలు ఎల్ల చదువు తున్నారో తెలుసుకోవటానికి తప్పని సరిగా పేరెంట్స్ మీటింగ్‌కు హాజారు కావాలని సూచించారు. తల్లిదండ్రులు తప్పని సరిగా పిల్ల లతో రోజు మాట్లాడాలని వారితో గడపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోలాటం, నృత్యాలు ఆకట్టుకునాయి. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, రైతు సంఘం నాయకులు స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ ఇందిర, రమేష్, విద్యా వాలంటీర్లు. కవిత, శివాని, తల్లిదండ్రులు పెద్దలు పాల్గొనారు.

రైతుల సంక్షేమమే ఏకైక లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని తాను రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తానని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన తన ఛాంబర్‌లో మాట్లాడుతూ రైతు కష్ట, నష్టం తెలిసిన తాను ఎప్పుడు రైతులకు వ్యతిరేకం కాదన్నారు. కొంత మంది టీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని మానుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన నిరంజన్ రెడ్డి తో పాటు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆ పార్టీ నుంచి ముగ్గురు నాయకులు పనిచేసిన రోజుల్లో వేరుశనగ పంటను ఎందుకు ప్రభుత్వపరంగా కొనుగోలు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం రైతుబంధు పేరుతో కాలయాపన చేస్తూ రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలను ఎత్తివేసిన విషయం గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఈ రాష్ట్రంలో రైతులకు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఇన్పుట్ సబ్సిడీ వంటి అనేక సబ్సిడీలను ప్రవేశపెట్టి రైతుల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ మధ్య ఇతర మండలాలకు చెందిన రైతులు పండించిన పంటను వనపర్తి మార్కెట్‌కు తరలించడం వల్ల కొంత ఇబ్బంది ఎదురైందన్నారు. ఎక్కడలేని విధంగా వనపర్తి మార్కెట్ యార్డులో రైతులకు గిట్టుబాటు ధర కలిపిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాంతన్న, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం పరిశీలన

మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ గురువారం మార్కెట్‌లో పర్యటించి రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సూపర్వైజర్ సర్వే ఫారాలు పరిశీలించాలి: కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లని పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్లదేనని, ప్రతి సూపర్వైజర్ 10 సర్వే ఫారంలను తప్పకుండా వెరిఫై చేయాలని కలెక్టర్డు సురభి ఆదేశించారు గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి సర్వే అంశంపై అదనపు కలెక్టర్, తాసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఫారంపై సూపర్వైజర్ వెరిఫై చేసినట్లు సంతకం ఉండాలన్నారు. ఎన్యూమ రేటర్లు తప్పులు చేయకుండా చూడాల్సిన బాధ్యత సూపర్వైజర్లదేనన్నారు. కొత్త కాలనీల్లో కూడా సర్వే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈనెల 26 లోపు సర్వే పూర్తి అయ్యేలా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య ప్రత్యేకాధికారులు, తాసీల్దార్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

బిల్లులు త్వరత గతిన చెల్లించాలి

అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరతగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రా లకు సంబంధించి ఇప్పటికే మంజూరు అయిన వాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరులో వరదలవల్ల దెబ్బ తిన్న రహదారులకు పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో వేగంగా మరమ్మతులు పూర్తి చేసి, యూసీ సమర్పించాలన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఈడబ్ల్యూఐడీసీ డిఈ, ప్రణాళికా అధికారి భూపాల్ రెడ్డి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని ఆత్మకూర్, అమరచింత, కొత్తకోట మున్సిపాలిటీలకు శుక్రవారం నీటి సరఫరా ఉండదని మిషన్ భగీరథ కార్యనిర్వాహన అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుగ్గపల్లి తండా వద్ద మరమ్మతువల్ల ఆత్మకూర్, అమరచింత కొత్తకోట మున్సిపాలిటీలతో పాటు మదనపూర్, పెబ్బేర్, శ్రీరంగాపూర్, చింతకుంట, కౌకుంట్ల గ్రామాలకు నీటి సరఫరా జరగదని ఆయన తెలిపారు.

18న డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ పర్యటన

నవతెలంగాణ- వనపర్తి

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 18న తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ బి.వెంకటేశ్వరరావు పర్యటించనున్నట్లు వనపర్తి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ఐడీఓసీలో సోమవారం 10:30 గంటలకు తెలంగాణ డెడికెటెడ్ బీసీ కమిషన్ బృందం నేతృత్వంలో సమావేశం ఉంటుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కాని అసోసియేషన్ సంఘాల ప్రజాప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్, దామాషాను, వాదనలను, ఆక్షేపణలు, సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు ప్రజా ప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందానికి తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి పట్టణ కేంద్రంలోని యాదవ సంఘం భవనం లో జయశంకర్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అకాడమీ నిర్వాహకులు విజయ మోహన్, కళ్యాణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందాలనుకునే వారు శుక్రవారం నుంచి జయశంకర్ అకాడమీలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9849272349, 8074260130 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-పెబ్బేరు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 12వ వార్డులో కొనసాగుతున్న కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఏవిధంగా చేస్తున్నారో, ఎన్యుమరేటర్లు సర్వే ఫామ్‌లో వివరాలు ఏవిధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇన్చార్జి బుర్రమోని రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు బాలికల ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థినులు ధన్వాడలో ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబా ల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కన బర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మండల విద్యాధికారి బాల రాజు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంతోష , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | నవంబర్ 15, 2024 | www.navatelangana.com

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) మూడవ మహాసభలు అచ్చంపేట పట్టణంలో ఈనెల 24, 25 తేదీలలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు జిల్లా నుంచి కార్మికులు, కర్షకులు, రైతులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం ఆర్.శ్రీనివాసులు అధ్యక్షతన సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్, జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్, గీత, దేశనాయక్, ఆంజనేయులు, బి.ఆంజనేయులు, జిల్లా నాయకులు నరసింహ, ఈశ్వర్, మల్లేష్, శంకర్ నాయక్, శివవర్మ, శ్రీనివాసులు, అశోక్, దశరథం, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, రీజినల్ కో-ఆర్డినేటర్ మధు సూదన్ శర్మ, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, స్పెషల్ అబ్జర్వర్ నాగార్జున రెడ్డిలతో కలిసి జిల్లాలో నవంబర్ 17, 18న నిర్వహించు గ్రూప్-3 పరీక్ష సన్నద్ధతపై డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, చీఫ్ సూపరిండెంట్స్, అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పరీక్షకు హాజరయ్యే ప్రతి అభ్యర్థి ప్రశాంతంగా నిబంధనల ప్రకారం పరీక్ష రాసేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 17, 18న టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో టీజీపీఎస్సీ నియమ, నిబంధనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు వ్రాసే విధంగా చూడాలని, ఇందుకు గాను అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 9,478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకు గాను 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 17న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్-1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష, సాయంత్రం 3గంటల నుంచి 5.30గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ, 18న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను పోలీసుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం నుండి టీజీపీఎస్సీ నిబంధనలు పాటిస్తూ తరలించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో పాటు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీటింగ్, రూమ్ వారీగా అభ్యర్థుల కేటాయింపు, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు.

విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు



నాగర్‌కర్నూల్‌లో..



పెంట్లవెల్లిలో..



తెలకపల్లిలో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణలో జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి ఉచిత న్యాయ సేవలను పొందాలని తెలిపారు. బాలబాలికలకు యుక్తవయసు వచ్చేంత వరకు వారికి హక్కులు, భద్రత, రక్షణ, చదువు, పౌష్టికాహారం, విజ్ఞానాన్ని అందించడాన్ని ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బాధ్యతను సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా బాలలహక్కుల పరిరక్షణకు తోడ్పడుతోందని చెప్పారు. విద్యార్థులు బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి సబిత, డీఈఓ గోవిందరాజులు, ప్రభుత్వ ప్లీడర్ బ్రహ్మేశ్వర రావు, ఉచిత న్యాయ సలహా న్యాయవాది మధుసూదన్ రావు, నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్ రెడ్డి, న్యాయవాదులు శ్యాం సుందర్రావు, రామచందర్, సత్యనారాయణ, ఖాజా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో జటప్రోల్ గ్రామంలో బాలల దినోత్సవాని ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రమటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అంజమ్మ, కృష్ణయ్య, రమణ బాబు, కోటయ్య, కురుమయ్య, శ్రీనివాసులు, ప్రమోదు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని రాకొండ కేజీబీవీ, జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోనేరు సంస్థ కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ హసీనా, ఉపాధ్యాయులు, పి.ప్రశాంతి, జె.శ్రీదేవి, ఎం.భాగ్యలక్ష్మి, జి.అపర్ణ, సి.ప్రవళిక, జి.బాలీశ్వరమ్మ, కె.పద్మమ్మ, స్రవంతి, బి.శారద, బి.శోభ, జ్యోతి, కె.సరస్వతి, జి.లక్ష్మి, టి.రేణుక, స్వాతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద కార్వాములలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఖాజా జియావుద్దీన్ తెపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పరుశరాములు, అనిల్ కుమార్, స్వామి, శివలింగం, సిద్ధిక్, దయాకర్ రెడ్డి, రేణయ్య పాల్గొన్నారు. మండలంలోని కల్వకోల్, నక్కలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాల దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు చాచా నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వనిత, ఉపాధ్యాయులు సాయి రెడ్డి, నిర్మల, స్రవంతి, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు : జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలు బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్ డాన్స్, స్పీచ్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎండిరఫీ, ఉపాధ్యాయులు నాగరాజు, భార్గవి, శిరీష, మెహరాజ్, స్వప్న, హైమావతి, రహీన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



కోడేరులో..

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల మార్కెట్ యార్డులో గ్రామైక్య సంఘం 2 వారు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలకపల్లి, రాకొండ, పర్వతాపూర్, దాసిపల్లి గౌరెడ్డిపల్లి, రామిరెడ్డిపల్లి గ్రామాలలో వరి పండించిన రైతులు ప్రభుత్వం చేపడుతున్న మద్దతు ధర ఏ గ్రేడు వడ్లకు రూ.2,320, సాధారణ వడ్లకు రూ.2,300. తేమశాతం 14 ఉండాలని ప్రతి రైతు వడ్లు తీసుకొచ్చేటప్పుడు వ్యవసాయ అధికారి చేత ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్‌కు మొబైల్ నెంబరు లింకు ఉన్న ఫోన్ నెంబర్ మాత్రమే తీసుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, తెలకపల్లి గ్రామ సంఘం 2 కార్యదర్శి ఆఫ్రిన్, కోశాధికారి భాగ్యలక్ష్మి, ఏపీఎంటీ నిరంజన్, సీసీ నరసింహ, వీవోఏ ఫర్హాద్ బేగం, ఎక్స్ ఎంపీపీ వారణాసి శ్రీనివాసులు, గుగ్గిల ప్రకాష్, పెద్దపల్లి వెంకటయ్య గౌడ్, బాలగౌడ్, నరేందర్ గౌడ్, నారాయణ గౌడ్, బొప్పెల్లి నిరంజన్, మాజీ ఎంపీటీసీ వట్టిపల్లి నరసింహ, డిప్యూటీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.





బిజినపల్లి : మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంగనూరు, లట్టుపల్లి వరి కొనుగోలు కేంద్రాలు డీఆర్డీఓ చిన్న ఓబులేష్ సందర్శించి తనిఖీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, డీపీఎం అధ్యక్షురాలు నిర్మల, సీసీ ప్రశాంత్, వీఓఏ స్వప్న పాల్గొన్నారు.

'ఉద్యోగులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-కందనూలు

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్యోగ నిమిత్తం వెళ్లిన అధికారులపై దాడి చేసి గాయపరచడం అమానుషమని దాడికి కారకులైన వారిని, కుట్రదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ తరపున విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల శాఖ అధ్యక్షులు కుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, సింహారెడ్డి, సంజీవ గౌడ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయం ఐడీఓసీ ఆవరణలో టీజేఏసీ పిలుపుమేరకు వికారాబాద్‌లో అధికారులపై దాడికి నిరసనగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో టీజీఓస్ అధ్యక్షులు పి.రాజశేఖర్‌రావు, అసోసియేట్ అధ్యక్షులు ఖాజమైనుద్దీన్, కోశాధికారి రాజు, టీఎన్జీవోస్ కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి ఎండి.షర్పుద్దీన్, ఉపాధ్యక్షుడు యూటీఎఫ్ నాయకులు తిరుపతయ్య, శోభన్ బాబు, ప్రభుత్వ ఉద్యోగుల అన్ని శాఖల గజిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



వంగూరు : కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండిత్ రావు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఉద్దేశంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆడిన పన్నాగమన్నారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, యాదగిరి రావు, జనార్ధన్, రఫీ, జగపతిరావు, గఫూర్, దశరథం, సతీష్ తదితరులున్నారు.

జిల్లా కలెక్టర్‌కు తప్పుడు సమాచారం ఇస్తున్న మత్స్యశాఖ అధికారిని

- జీవో 47ను తుంగలో తొక్కిన మత్స్య శాఖ అధికారిని
- విలేకరులను బదలాం చేస్తున్న అధికారిని

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

రిజెండర్లతో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, హైదరాబాద్ మత్స్యశాఖ డైరెక్టర్, డీపీఆర్ఓలకు విలేకరులపై బదలాం చేస్తూ జిల్లా మత్స్యశాఖ అధికారిని తప్పుడు సమాచారం అందిస్తున్నారు. బుధవారం నవ తెలంగాణలో వచ్చిన వార్తలు ప్రజల పక్షాన వార్తలు రాయడం జరుగుతుంది. మత్స్యకారుల అభివృద్ధి, ఆర్థిక బలోపేతం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీపై చేప పిల్లల ను అందిస్తున్న క్రమంలో సురక్షితమైన, నాణ్యమైన మంచి సైజు గల చేపలను వదలాల్సి ఉంది. సోమశిల కృష్ణ నది రిజర్వాయర్లో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్ సమక్షంలోనే నాణ్యమైన సైజులు లేవని రిజెక్ట్ చేశారు. చేప పిల్లలు విడిచిన రిజర్వాయర్ చెరువులలో అవకతవకలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యక్తం చేసిన మత్స్యకారుల పక్షాన వార్తలు ప్రచురించాం. గురువారం జిల్లా మత్స్యశాఖ అధికారిని రిజెండర్‌లో రిపోర్టర్ మాఫియాకు కొమ్ముకాస్తూ సింగోటం జలాశయానికి వెళ్లిన అధికారి ఎవరంటూ ప్రశ్నిస్తూ ఉన్నతాధికారు లకు తప్పుడు సమాచారం అందిస్తున్నారు. సింగోటం రిజర్వాయర్లో చేపలు విడిచి ఎందుకు అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ గంగారాంను, కిందిస్థాయి అధికారులను పంపించి విడిచిపెట్టారు? కానీ తెలంగాణ ప్రభుత్వం అందించిన జీవో నెంబర్ 47 తుంగలో తొక్కారు. ఈ జీవో ప్రకారం రిజర్వాయర్లలో చేపలు వదలాలంటే జిల్లాలకు చెందిన జిల్లా మత్స్య శాఖ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యుల సమక్షంలో నాణ్యమైన కరెక్ట్ సైజుల వారీగా వదలాల్సి ఉన్న మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ చేతుల మీదుగా వదిలేందుకు పంపిన అధికారులు ఎవరు? పంపిన వారిపై జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్ వీరిలో ఎవ్వరు యాక్షన్ తీసుకుంటారు. లేదా రిజెండర్లతో తృప్తి చెందుతారా? చేతిలో అధికారం ఉంది కదా అని ఇలాంటి వాదనలు చేస్తున్న మత్స్యశాఖ జిల్లా అధికారిని సస్పెండ్ చేస్తారా.. లేదా.. అని మత్స్యకారులు, ప్రజలు వేచి చూడాలి. అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ నాగర్‌కర్నూల్ గంగారాంను వివరణ కోరగా సింగోటం జలాశయంలో తమని జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏడి చేపలు విడిచేందుకు పంపారని వివరణ ఇచ్చారు.



వృద్ధాశ్రమం ఆకస్మిక తనఖీ



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో జి.సబితా మండలంలోని లూడ్డ నగర్ కాలనిలోని వృద్ధాశ్రమం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పరిసరాలను క్షుణ్ణంగా పరిలించారు. వంటగదిలో కూరగాయలు, నిత్యవసర సరుకులు, బియ్యం మొదలగు వాటిని పరిశీలించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తరువాత వృద్ధులతో సమావేశమై వారికి ఏమైనా సమస్యలు ఉన్న నిర్భయంగా చెప్పొచ్చన్నారు. ప్రతి రెండు వారాలకు సారి మెడికల్ క్యాంప్ నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేయిస్తున్నాము. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార సంఘం 71వ వారోత్సవాలు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

అఖిల భారత 71వ సహకార సంఘవారోత్సవాలు కల్వకుర్తి పట్టణంలోని సింగల్ విండో కార్యాలయం ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఏడురంగుల జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 16న ఉదయం 10గంటలకు సహకార సంఘాలలలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడులు సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలపై రాష్ట్ర సహకార సంఘ అధికారులతో సభ్యులకు అవగాహన నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు పుల్లారెడ్డి, రాము నాయక్, వెంకటయ్య, ఫరీద్, డీఈఓ వెంకట్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బుడుగు శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో వ్యవసాయ సహకార సంఘం దినోత్సవ సందర్భంగా చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ సహకార సంఘం దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, సిరాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

'దాతల సహకారంతో సీసీటీవీలు ఏర్పాటు చేస్తాం'



నవతెలంగాణ-తెలకపల్లి

గ్రామంలో నేరాల నివారణకు సత్వర సమాచార సేకరణకు సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు విషయంపై గ్రామ పెద్దలకు, ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు నిరోధించడంలో ఉపయోగపడతాయని కోరడంతో గ్రామంలోని దాతలు రూ.16 వేలు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు కోసం వితరణ చేసినట్లు ఎస్సై తెలిపారు. వితరణ చేసిన దాతలకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, గ్రామ దాతలు, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎరుకలి బాలస్వామి(46) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గెల్వాలయ్య, వెంకటయ్య, బాలరాజ్, అక్బర్, తారకేష్, కేశవులు, శివశంకర్, అమృతయ్య, రాఘవేందర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిత్ర లేఖనంలో నవ్య ప్రతిభ



నవతెలంగాణ - ఊరుకొండ

క్లాస్‌మెంట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వకుర్తి డివిజన్ స్థాయి చిత్రలేఖన పోటీలలో ఊరుకొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నవ్య అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో కల్వకుర్తి డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని నవ్యను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మిడ్డే మిల్స్ చార్జీలు పెంచాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మిడ్డే మీల్స్ చార్జీలను పెంచాలని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మీడ్డే మిల్స్ చార్జీలను పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా మధ్యాహ్నం పూట భోజనం చేశాక తాగుదామంటే కనీసం తాగునీరు కూడా లేని పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. అంతేకాకుండా మరుగుదొడ్లు కూడా సరిగా లేవన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిల వ్యవస్థకు చేరాయన్నారు. విద్యార్థులు భయభ్రాంతులతో ఎప్పుడు కులుతాయోనని భయపడుతూ చదువుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపైన స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు ఉంటాయని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భానుచందర్, నిర్మల, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆర్మీ జవాన్ ఆత్మహత్య

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ నక్క శివయ్య(28) తన ఆరోగ్యం బాగాలేదని మనస్థాపం చెంది గురువారం తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయిన పోయాడని తన తల్లి నీలమ్మ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై కే.శ్రీనివాసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరదేశి నాయుడు ఐపీఎస్‌కు నివాళి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో 1993లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకి ఎస్పీగా విధులు నిర్వహిస్తూ కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామం శివారులో నక్సలైట్లు పేల్చిన బాంబు దాడిలో గాయపడి పోరాడి చనిపోయిన అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు యొక్క వర్ధంతిని స్మరిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరదేశి నాయుడు బాంబు దాడిలో గాయపడినప్పటికిని చాలా ధైర్యంగా పోరాడి మృతి ఒడిలోకి చేరుకున్నారని వారి ధైర్యాన్ని జిల్లా పోలీస్ సిబ్బందికి జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఏడీడీఎల్ ఎస్పీ సి హెచ్.రామేశ్వర్, ఏఆర్ ఏడీడీఎల్ ఎస్పీ టీఏ.భరత్, డీసీఆర్‌బీ సీఐ ఉపేందర్, ఎస్‌బీ సీఐ శ్రీనివాస్, ఏఆర్ఐ జగన్ సిబ్బంది పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తెలకపల్లి

వరి ధాన్యం విక్రయంలో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా సహకార సంఘం అధికారి రఘునాథ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయనతో పాటు సంఘ అధ్యక్షులు ధ్యాసాని భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మధురావు, మానిటరింగ్ ఆఫీసర్ గణేష్, సంఘ ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి యాదయ్య, పాలక వర్గ సభ్యులు రాజ మహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, అచ్యుతా రెడ్డి, లింగాస్వామి, ఉషన్న, మండల వ్యవసాయ అధికారి నర్మద, సంఘ సీఈఓ ధర్మవీర్, రైతులు, సంఘ సిబ్బంది, సెంటర్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని పీపీసీ లక్నారం సెంటర్‌ను సందర్శించారు.

వేధిస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయండి : షీ టీం



నవతెలంగాణ-కందనూలు

విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకొచ్చి పిర్యాదు చేయాలనీ షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గురువారం 'బాలల దినోత్సవం సందర్భంగా సీఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో షీ టీం, పోక్సో చట్టం గురుంచి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందని, బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కేంద్రం కో-ఆడినేటర్ శ్రీలత భరోసా యొక్క సేవలు, పోక్సో చట్టం గురుంచి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు, షీ టీం మెంబర్ వెంకటయ్య, భరోసా టీం రాధిక తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-కందనూలు

డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా, గ్రామాల ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీయొక్క విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ 9959226288 ను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను తపాలా ద్వారా పొందొచ్చు

- జిల్లా తపాలా అధికారి సృజన్ నాయక్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం నుంచి లభించే ప్రభుత్వ పథకాలను తపాలా ద్వారా కూడా పొందొచ్చని జిల్లా తపాలా అధికారి సృజన్ నాయక్ ప్రజలకు వివరించారు. గురువారం మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామంలో తపాలా పొదుపు పథకాలపై ఇంటింటికి తిరుగుతూ గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తపాలా సహాయకులు జగన్ గౌడ్, బీపీఎంలు శేఖర్, కుర్మయ్య, గోపాల్ రావు, సమత, శశిందర్ యాదవ్, గ్రామ నాయ కులు రవి నాయక్, వెంకటస్వామి, ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ ఉన్నారు.

'ఇంటింటి సర్వేతో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మేలు'

నవతెలంగాణ-కందనూలు

ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతుందని, దేశానికే ఈ సర్వే ఆదర్శం కానున్నదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షు లు కాళ్ళ నిరంజన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయడం చారిత్రాత్మక నిర్ణయమని, సర్వే ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్



నవ తెలంగాణ - క్రిష్టా

మండల కేంద్రంలోని క్షీరాలింగేశ్వర దేవాలయంలో ఆవరణంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ దయాకర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుందని, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు.ధాన్యం కుప్పలు తేమశాతం వచ్చిన వెంటనే ప్రభుత్వం సూచించిన రైస్ మిల్లకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. కాంట చేసిన ధాన్యం బస్తాలను స్వయంగా పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలన్నారు. ఐకేపీ సభ్యులు, నిర్వాహకులు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ, కోస్గి పరిసర ప్రాంతాల ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు తెలియజేయునది. శుక్రవారం తేదీ 15.11.2024న ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డైల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేట డీఎం లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఫోన్ నెంబర్ 7382826293కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు, సూచనలను తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయా ణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



నవ తెలంగాణ - నారాయణపేట

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఏఎంసీ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్ సలీం, కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్న విలేఖరులను ఆదుకుంటాం'



నవ తెలంగాణ - ఊట్కూర్

ఆపదలో ఉన్న విలేఖరులకు తమ వంతుగా సహాయం అందజేయటమే తన కర్తవ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు గణప రఘు, నారాయణపేట ఉర్దూ జర్నలిస్టులు మహమ్మద్ సిద్ధికి మొహమ్మద్ తఖీ, మహమ్మద్ ఆసిఫ్ సల్మాన్ అన్నారు. ఊట్కూర్ మండల సహారా విలేఖరి మహమ్మద్ వసీం క్యాన్సర్‌తో చికిత్స పొందుతుండటంతో తన వంతుగా భావించి ఆర్థిక సహాయంగా రూ.10 వేల నగదును వసీం కుటుంబానికి అందచేయాలని జర్నలిస్టులు ముజాహిద్ సిద్ధికి మహమ్మద్ తఖీ మహమ్మద్ ఆసిఫ్ సల్మాన్‌లు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డిని కలిసి వారు అందజేశారు. కార్యక్రమంలో నక్క శ్రీనివాస్, జర్నలిస్టులు ముజాహిద్ సిద్ధిఖి, మహమ్మద్ తఖి, మహమ్మద్ ఆసిఫ్, సల్మాన్ సీనియర్ జర్నలిస్ట్ నక్క శ్రీనివాస్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

ప్రపంచ డయాబెటీస్‌పై అవగాహన



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ ఆదేశాల మేరకు.. ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో డయాబెటిస్ రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ , ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ జీవన శైలీలో ఎటువంటి ఆహారం తీసుకోవాలి, వ్యాధి లక్షణాలు, నివారణ, మందులు ఏ విధంగా తీసుకోవాలి, పరీక్ష లు ఎప్పుడు చేసుకోవాలి, డయాబెటీస్ నుంచి మనము ఏవిధంగా రక్షించుకోవాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నరసింహులు , స్టాఫ్ నర్స్ సౌందర్య ఆరోగ్య కార్యకర్త శైలజ ,సుజాత, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ పర్యవేక్షకురాలు ,ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో మీసేవ కేంద్రాలు పనిచేయాలి

- ఈడీఎం శివ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో మీ - సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలని ఈడీఎం శివ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మీ సేవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మీసేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు వాటి ప్రాధాన్యత పై ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి మీ సేవ కేంద్రంలో ఆధార్ యూ సీ ఎల్ ఏర్పాటు చేసేందుకు ఈ.ఎస్.డీ. కి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అలాగే సదరం, ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రికల్చర్ లాంటి అన్ని రకాల సేవలను ప్రజలకు అందించే విధంగా మీ సేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపానున్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అందరూ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

18న తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ పర్యటన

- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్

నవతెలంగాణ - నారాయణపేట

మహబూబ్‌నగర్ జిల్లా ఐడీఓసీలో నవంబర్ 18 న సోమవారం తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ బీ.వెంకటేశ్వరరావు ఐఏఎస్ (రిటైర్డ్) బృందం నేతృత్వంలో సమావేశం ఉంటుందని నారాయణపేట జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కాని అసోసియేషన్ సంఘాల ప్రజాప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్, దామాషాను, వాదనలను, ఆక్షేపణ లు, సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. బీసీలకు స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లను, దామాషాను క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసు కునేందుకు తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందం పర్యటిస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు ప్రజా ప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందానికి తెలియజేయవచ్చునని పేర్కొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-నారాయణపేట

దేశ భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం బాల సదన్‌లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమన్నారు. నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో వివిధ రంగాలలో స్థిర పడాలన్నారు. భాష, బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమానికి బాలల హక్కుల కమిషన్, జువైనల్ సంక్షేమ బోర్డు, మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నాయన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన బాలలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ వస్తువులతో కూడిన కిట్లను పిల్లలకు అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మైనారిటీ అధికారి రషీద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు యాదయ్య, కమలమ్మ డీసీపీఓ తిరుపతయ్య, చిల్డ్రన్ హోమ్ ఇంచార్జి నిహారిక, ఆనంద్, రాజేష్ పాల్గొన్నారు.

టిల్ స్టార్ హై స్కూల్‌లో..

జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్‌లో గల లిటిల్ స్టార్స్ హై స్కూల్‌లో గురువారం చిల్డ్రన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.ఉమా మనోహర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులచే కేక్ కట్ చేసి చిల్డ్రన్స్ డే ఘనంగా నిర్వహించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటలలో గెలుపొందిన విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ బహుమతులను ప్రధాన చేశారు. అంతకుముందు భారత మొదటి ప్రధానమంత్రి చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిలు, రేణుక, ఉపాధ్యాయ బృందం, పీఈటీ గణేష్ నాయక్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : మండల పరిధిలోని బిజ్వర్ గ్రామ జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్ర పటాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు మహేష్ కుమార్, గోపాల్, నాగరాజు, గజలప్ప, హర్షద్, సరిత విద్యార్థులు పాల్గొన్నారు.

మక్తల్ : మక్తల్ పట్టణంలోని గురువారం నెహ్రూ విగ్రహం దగ్గర పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతదేశం తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి, దేశం కోసం నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, కాంగ్రెస్ మక్తల్ పట్టణం అధ్యక్షుడు రవి కుమార్, గణేశ్ కుమార్, గొల్లపల్లి నారాయణ, గణేశ్ కుమార్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూల్‌లో..

మక్తల్ పట్టణంలోని బ్రైట్ స్టార్స్ గ్రామర్ పాఠశాలలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనంద సమయంలో వైద్యశాలలో రోగులకు అన్నం, పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు చాచా నెహ్రూ సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు రహీమ్ పటేల్, పాఠశాల, ఈఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, మంజూర్ ఇలాహి, డాక్టర్ మునావర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఖమర్ జహన్, వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు షఫీ ఉర్ రెహమాన్, ఖాజీ షుజాఉద్దీన్ రహ్మణి శారద, సల్మ బేగం తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : బాలల దినోత్సవం పురస్కరించుకొని, మరికల్ ఎంపీపీఎస్, ఉర్దూ మీడియం పాఠశాలలో, ముందుగా విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల పండ్లు, కూరగాయల గురించి వాటి ఉపయోగం గురించి ఆంగ్లంలో చక్కగా ఉపన్యాసం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముల్లా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతోనే విద్యను అభ్యసించగలరని, అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందగలరని తెలిపారు. తీలేరు పాఠశాలలో ఏర్పాటు చేసిన యంగ్ ఆరేటర్ క్లబ్, డిజిటల్ తరగతులకు సంబంధించి లిటరసీ లైట్ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలను ఎంఈఓ మనోరంజని పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో బాలల దినోత్సవానికి గుర్తుగా చిన్నారులతో కలిసి పూల మొక్కను నాటారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

రిషి స్కూల్‌లో..

నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిత దాగి ఉందని రిషి స్కూల్ కరస్పాండెంట్ నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాజి, ఉపాధ్యాయులు విష్ణురెడ్డి, రాకేష్, నాగరాజు, కురుమూర్తి, శ్రీలక్ష్మి ఆశ, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



క్రిష్టా : భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురష్కరించుకొని క్రిష్టా మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పాఠశాల కరస్పాండెంట్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ వేషాధనలో వచ్చి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై బోధించారు. స్కూల్ కరెస్పాండెంట్ శివరాజ్ పాటిల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని, విద్యార్థుల కలలు సకారం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక కుటుంబ సర్వేను ఆసరగా చేసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్ల మీ చరవాణికి ఓటీపీ వచ్చిందని ఓటీపీని మాకు చెప్తే మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఇలాంటి మోసపూరితమైన మాటలు నమ్మ రాదని, ఎలాంటి ఓటీపీలను, ఆధార్ నెంబర్లను గుర్తు తెలియని వ్యక్తులు అడిగిన చెప్ప రాదని తెలిపారు. చాలా మంది అధిక లాభాల కోసం ఆశపడి ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి, మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసపూరిత మైనదని గ్రహించాలని పేర్కొన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూ ఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మవద్దని, అది సైబర్ మోసం అని గ్రహించాలన్నారు. ఆన్‌లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసినప్పుడు మీ ఫోన్‌లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని, తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేత మోసపోయినచో 1930కి లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు.



డ్రైవింగ్ సమయంలో.. అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్

నవ తెలంగాణ - నారాయణపేట

డ్రైవింగ్ సమయంలో.. అప్రమత్తంగా ఉండాలని ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ ట్రెనింగ్ సెంటర్‌లో ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటీఓ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు.

వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకా నిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్‌కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



నవ తెలంగాణ - క్రిష్టా

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ కుల సర్వేలో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న సర్వే కొనసాగుతుందని ఎంపీడీఓ జానయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని మూడుమాల్ తదితర గ్రామంలలో విస్తృతంగా కొనసాగిన సర్వే కార్యక్రమాన్నీ పరిశీలించి మాట్లాడారు. ఈ సర్వేను మండల సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేశారని, సాయంత్రం వరకు జరిగిన ఈ సర్వేలో మండలంలో వివిధ బ్లాక్‌ల పరిధిలోకుటుంబాలను గుర్తించినట్లుగా చెప్పారు. ఈ కుటుంబాల గుర్తింపు ఆధా రంగా మండలానికి సర్వేఫాంలు అందించనున్నట్లు తెలిపారు. మండలంలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా అన్ని కుటుంబాలను సర్వే నిర్వహించామన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి ఆపోహలకుపోవద్దని సర్వేసిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని సూచించారు.

ఊట్కూర్ : ఎలాంటి లోపాలు లేకుండా సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి కుల గణన సమగ్ర సర్వే చేపట్టాలని తహసీల్దార్ చింతా రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఓ బ్లా పూర్ గ్రామంలో జరిగి సర్వేలో చేపట్టి ఫారాలను పరిశీలించి అధికారులు ప్రజలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు.



వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి



నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు.

గురువారం కొనుగోలు కేంద్రం వద్ద నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేయకుండా మేలు చేసే విధంగా త్వరలోనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావటానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అడివి ఆంజనేయులు మల్దకల్, కృష్ణ, వెంకటేష్, జయప్ప,వీరేష్ పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామి హుండీ రూ.18,41,990లు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశిలక్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ ఆదాయం రూ.18,41,990లు లభించినట్లు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. గురువారం దేవాలయంలో జరిగిన హుండీ లెక్కింపులో దేవాదాయ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. గత ఏడాది రూ.18, 69, 471లు వచ్చినట్లు తెలిపారు. చింతలముని దేవాలయం హుండీ రూ.14,760 కాగా గత ఏడాది రూ.15,696 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వీ ఎస్ సేవా సంఘం గద్వాల బ్రమరాంబికా సేవా సంఘం గట్టు సభ్యులు పాల్గొని హుండీ లెక్కించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు, బాబురావు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ - నవాబ్‌పేట

నవాబ్‌పేట్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటలకు నవాబ్‌పేట్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ కార్యక్రమానికి అధ్యక్షత జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గ్రూప్-3 పరీక్షలను ..
ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షలను పగడ్బందీగా,ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహి ంచాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. ఈ నెల 17న ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18న సోమ వారం ఉదయం 10:00 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్షలు నిర్వహి ంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు.ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఐడీ కార్డు విధిగా తీసుకురా వాలన్నారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ లు, చేతి గడియారాలు తీసుకో రాకూడదని తెలిపారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 8570 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 25 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 25 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 5 గురు రూట్ ఆఫీసర్లు, 5 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 64 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీ సర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష సమయంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడపాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.తాగునీటి సదు పాయంతో పాటు పారిశుధ్య పనులను చేపట్టాలన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, రీజినల్ కో-ఆర్డినేటర్ రామ్మోహన్,చీఫ్ సూపరి ంటెం డెంట్లు, నోడల్ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

కార్మిక శాఖలో నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భవన నిర్మాణాలకు సంబంధిత అన్ని ఇంజినీరింగ్ శాఖలు తమ పేర్లను కార్మిక శాఖలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమంపై జిల్లా స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణాలకు సంబంధించి అన్ని ఇంజినీరింగ్ శాఖలు కార్మికశాఖలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయిం చుకో వాలని అన్నారు. కార్మిక చట్టం ప్రకారం భవన, ఇతర నిర్మాణాలు జరుగు తున్నప్పుడు వాటి నిర్మాణానికి అయ్యే వ్యయం విలువలో ఒక శాతం సెస్ వసూలుచేసి కార్మిక శాఖకు చెల్లించాలని సూచించారు. నిర్మాణాలకు అను మతులు ఇచ్చే అధికారులు ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని ఆదేశించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కార్మిక శాఖలో రూ.110లు చెల్లించి తమ పేరు నమోదు చేసుకుంటే అనేక ప్రయో జనాలు పొందే అవకాశం ఉందన్నారు. జిల్లా అధికారులు వారి వారి శాఖల్లో నిర్మాణపనులు జరిగినప్పుడు పని ప్రదేశాలను పరిశీలించి, కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కార్మిక కమిషనర్ మహేష్ కుమార్, డీపీఓ శ్యామ్ సుందర్, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, ఆర్.బీ ఈ.ఈ ప్రగతి,టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు వరం..
కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

ఆడపడుచులకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గద్వాల నియోజకవర్గం వివిధ గ్రామాలు, గద్వాల పట్టణం లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా రూ.లక్ష 116 అందిస్తున్నారన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో . భవిష్యత్‌లో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో భవిష్యత్‌లో కూడా అదేవిధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపేదవాడికి సంక్షేమ పథకాలు అందించేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలుకళ్యాణలక్ష్మి, డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్ , విజయ్, రాజారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, పాల్గొన్నారు.

విత్తనపత్తి రైతులపై దోపిడీని అరికట్టాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విత్తన పతి రైతులపై దోపిడీని అరికట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గట్టు మండలం తుమ్మల చెరువు గ్రామంలో బోయ గోవిందు అనే రైతు పొలాన్ని పరిశీలిస్తూ గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడారు. దశాబ్దాలుగా సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులు మాత్రం అప్పులపాలవుతుంటే కంపెనీలకు, రైతులకు మధ్య వర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెక్కుతున్నారని అన్నారు. దీనికంతటికి కారణం రైతులపై జరుగుతున్న దోపిడేనని అన్నారు. గతంలో శాంపిల్ తీసిన తర్వాత పాస్ అయితేనే మిగతా విత్తనాలను తీసుకెళ్లే వారిని, ప్రస్తుతం విత్తన పత్తిని మొత్తం తీసుకెళ్లి ఫెయిల్ కాకున్నా, అయినట్లు చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలను ఉన్నత అధి కారుల దృష్టికి తీసుకెళ్తూ త్వరలో రైతుల తో సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ చేపడ్తామని అన్నారు. ఈ కార్యక్ర మం లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, అంజి, పెద్ద నరసింహులు,జంగిలప్ప రైతులు నరసి ంహులు, చిన్న గోవిందు, ఉలిగప్ప, పరమేశు, నరేష్, దానప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

జింకకు తప్పిన ప్రమాదం



జోగులాంబ గద్వాల : ప్రమాదానికి గురైన జింకకు గద్వాల ప్రాంతీయ పశు వైద్యశాలలో చికిత్స నిర్వహించినట్లు పశు వైద్యాధికారి ఎస్.పి రంజిత్ కుమార్ తెలిపారు. అయిజ మండలం వద్ద ఒక జింక ప్రమాదానికి గురైందని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు వైద్యం కొరకు దానిని ప్రాంతీయ వైద్య శాల గద్వాలకు సీరియస్ కండిషన్ లో జింకను తీసుకువచ్చారని, జింక పరిస్థితి విషమంగా ఉందని గ్రహించిడాక్టర్ రంజిత్ దానికి మెరుగైన వైద్యం చేశానని అది కోలుకున్న తర్వాత ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు అప్పజెప్పినట్లు రంజిత్ కుమార్ తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ తేజస్విని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవ తెలంగాణ - గట్టు

వచ్చేనెల డిసెంబర్‌లో మంచీర్యాల ఉషోదయ హైస్కూల్ జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ , అండర్ - 08, 10, 12, సంవత్సరాల బాలబాలికలు) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024,మీట్‌లకు గద్వాల సమీపంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిన్నే నుంచి పవిత్ర రెండు విభాగాలలో రేవతి, వెన్నెల అశ్వినీలు కూడా తమ తమ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే ఎంపీహెచ్ఎస్ కుచినెర్ల గ్రామం నుంచి భరత్ కుమార్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సహకారం అందించిన ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యా యు లు, గ్రామపెద్దలు, యువకులకు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పిల్లలను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



జోగులంబ గద్వాలలో..

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. చిల్డ్రన్స్‌డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాల సదనంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. పిల్లల అభ్యాసం, వారి సమగ్ర అభివృద్ధికి బాల సధాన్ మంచి గుణాత్మక విద్యతో పాటు వివిధ కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. "ఇవాళ్టి పిల్లలు రేపటి పౌరులు" అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హెూమ్ మీకు భద్రతగా, సురక్షితంగా ఉంటుందని అన్నారు. మీ అభివృద్ధికి మేము ఎప్పుడూ తోడుగా ఉంటా మని అన్నారు. బాల సదనాన్ని తరచుగా సందర్శిస్తూ ఉంటారని, ఇక్కడ పిల్లలందరికీ విద్యతో పాటు మంచి భోజనం పౌష్టిక ఆహారంతో పాటు వ్యక్తిగత ప్రత్యేక శ్రద్ధలు అందించడం జరుగుతుందన్నారు.బాలసదనంలో ఉన్న పిల్ల లందరూ అదృష్టవంతులని తెలిపారు. అనంతరం బాలల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 8 నుంచి 14 వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మెమెంటోలు, స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. పిల్లలం దరితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమలో శిశు సంక్షేమాధికారి సుధారాణి, సీ. డబ్ల్యూ. సీ. చైర్మన్ సహదేవులు, సభ్య రాలు శైలజ, కోఆర్డినేటర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాచా నెహ్రూజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజును దేశ వ్యాప్తంగా చిల్డ్రన్స్ డే గా జరుపుకుంటారన్నారు.దేశంలో ప్రతి బిడ్డా ఆనం దంగా ఉండాలన్న నెహ్రూ ఆకాంక్ష రూపమే ఈ చిల్డ్రన్స్ డే అని అన్నారు. మన దేశ మొదటి ప్రధాన మంత్రి అయినా జవహర్‌లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ప్రేమ. వారు కనిపిస్తే చాలు ఆయన మనసు కరిగి పోయేది. అందుకే ఆయన పుట్టిన రోజున అంటే నవంబర్ 14న భారతదేశంలో బాలల దినోత్సవాన్ని నిర్వహి ంచుకుంటామని అన్నారు. చాచానెహ్రూ కోరిక ప్రకారం పిల్లలకు వారి హక్కులు, విద్యా సంక్షేమం అన్ని సవ్యంగా అందాలని, అలా అందించే బాధ్యత ఈ ప్రభుత్వం, పెద్దలు, సమాజానిదేనన్నారు. రాజ్యాంగం కూడా పిల్లల కోసం కొన్ని హక్కులను కల్పించిందని, ఆ హక్కులు వారికి అందేలా చూ డాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి హై స్కూల్‌లో..

గద్వాల పట్టణంలోని డ్యామ్ రోడ్డు బురద పేట కాలనీలో గల మాంటిస్సోరి హైస్కూల్‌లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణలతో అలరించారు. 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పీ. రవి ప్రకాష్ రెడ్డి, బాల దినోత్సవం, మాజీ ప్రధానమంత్రి నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ పీ. సుమ బిందు, పీ. నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - అయిజ రూరల్

పండిత్‌జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ బాలల దినోత్సవాన్ని ప్రధానో పాధ్యాయులు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు

ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే ఎస్ డీ రాజు ఆదేశాల మేరకు.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ 14 నవంబర్ 1889న ఉత్తంప్రదేశ్లోని అలహాబాద్లో జన్మించారని, ఆయన తొలి విద్యాభ్యాసం ఇంటి దగ్గర ప్రైవేటు ఉపాధ్యాయుల వద్దే కొనసాగిందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం 15 ఏళ్ల వయసులో నెహ్రూ ఇంగ్లాండుకు వెళ్లారన్నారు.అనంతరం ఇన్నర్టెంపుల్ అనే పేరున్న ప్రఖ్యాత న్యాయ విద్యాసంస్థలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసించారన్నారు. విద్యార్థి దశలోనే నెహ్రూ విదేశీ పాలనలో మగ్గుతున్న వివిధ దేశాల జాతీయ పోరాటాలను అధ్యయనం చేశారన్నారు. ఈ అనుభవంతో 1912 లో స్వదేశానికి తిరిగి వచ్చిన వెంటనే ఆయన స్వాతంత్రోద్యమంలో చేరి రెండో ప్రపంచయుద్ధంలో భారత దేశాన్ని బలవంతంగా పాల్గొనేలా చేయటాన్ని నిరసిస్తూ 31 అక్టోబర్ 1940న నెహ్రూ వ్యక్తిగత సత్యాగ్రహం చేశారు. దీంతో పోలీసులు ఆయననుఅరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇతరనేతలతో కలిసి 1941 డిసెంబరులో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. బొంబాయిలో జరి గిన కాంగ్రెస్ మహాసభల్లో నెహ్రూ చారిత్రక "క్విట్ ఇండి యా" తీర్మానాన్ని ప్రవేశపెట్టారన్నారు. 1942 ఆగస్టు 8న ఆయనను మరోసారి అరెస్టు చేసి అహ్మద్నగర్ కోట జైలుకు తరలించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదే ఆయన జీవితంలో అత్యంత సుదీర్ఘకాలపు, ఆఖరి నిర్బంధం. మొత్తంగా నెహ్రూ తొమ్మిదిసార్లు జైలుకు వెళ్లారని, 1945 జనవరిలో ఆయన విడుదలయ్యారన్నారు. "ఇండియన్ నేషనల్ ఆర్మీ"కి చెందిన అధికారులు, సైనికు లపై బ్రిటీష్ ప్రభుత్వం మోపిన కుట్ర అభియోగాలను ఎదుర్కోవటానికి నెహ్రూ న్యాయ వాదులను సమన్వ యపరిచారని,1946మార్చిలో ఆగ్నేయాసియాలో పర్యటిం చినట్లు తెలిపారు. 1946 జులై 6న కాంగ్రెస్‌కు అధ్యక్షునిగా నాలుగోసారి ఎన్నికయ్యారు. 1951 నుంచి 1954 వరకూ మరో మూడు పర్యాయాలు ఆయన తిరిగి ఈ పదవిని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం , నాన్ టీచింగ్ స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయ ంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ప్రధానో పాధ్యాయులు, ఎంఈఓ జీ సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ భవిష్యత్‌కి బంగారు బాటలు వేసుకొని విద్య, క్రీడా రంగా ల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్తులో దేశం గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు. నెహ్రూ జీవిత విశే షాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన వివిధ ఆట పోటీలు, వక్తృత్వ పోటీలు, నాటికలు, డ్రాయింగ్ ,పాటల పోటీలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు బహు మతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జ్యోతి, సుజాత, రమణమ్మ, సుహాసిని, లోకేశ్వరి, మల్లిక, గీత, బల రాముడు, నాగేశ్వరరావు, ప్రదీప్, అమృత్ కుమార్, కవిత,, శిరీష పాల్గొన్నారు.



జోగులంబ గద్వాలలో..



జోగులంబ గద్వాలలో..



అయిజ రూరల్‌లో..



గట్టులో..

ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం : సీఐటీయూ



నవతెలంగాణ - ధరూర్

కార్మికవర్గ ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి అన్నారు. గురువారం ధరూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ ధరూర్ మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాటాలు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు కార్మిక చట్టాల సవరణ వల్ల ప్రస్తుత, భవిష్యత్ లో కార్మిక వర్గం పై దోపిడీ, పీడన పెరుగుతాయని అన్నారు.కార్మిక వర్గం కనీస వేతనాలు, ఉద్యోగభద్రత పై పోరాటాలు చేస్తుంటే బీజేపీ మాత్రం హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గ హక్కులను హరిస్తుందని విమర్శించారు. కార్మిక వర్గం ఉత్పత్తి చేసిన సంపదపై కార్పొరేట్ శక్తుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని కార్మిక సం ఘాలు ప్రభుత్వాలకు అనుకూలంగా ఉండి, కార్మికులను తప్పు దోవ పట్టించి మోసం చేస్తున్నాయని విమర్శించారు.సీఐటీయూ కార్మిక వర్గాన్ని సంఘటితంగా ఉంచి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నదని అన్నారు.సంఘటిత, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులను సాధించుకున్నామని అన్నారు.మండలంలో కొందరు ఏఎన్ఎం లు ఉద్దేశపూర్వకంగా ఆశా కార్యకర్తలను వేధిస్తున్నారని జాబ్‌చార్ట్‌లో లేని పనులు చేయిస్తూ వారిని ఇబ్బం దులకు గురిచేస్తున్నారని, వారి పద్ధతి మార్చు కోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం ధరూర్ మండల సీఐటీయూ నూతన కమి టీని ఎన్నుకున్నారు.మండల కన్వీనర్‌గా శ్రీని వాస్ , కమిటీ సభ్యులుగా తిమ్మప్ప, పావని , మోష మాధవి , లక్ష్మి , ఆంజనేయులు , రామాంజనేయులు , సుజాత , నరసింహ , పద్మమ్మ , సరస్వతమ్మ వెంక టేష్ కొరెప్పలతో 15 మందిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు అనంతరం కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ధరూర్ మండలంలో కార్మికులను ఐక్య పరిచి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తూ సంఘ విస్తరణ కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, వీవో ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రాపర్టీ నేరాలపై పూర్తి దృష్టి సారించి అట్టి కేసులలో సరైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి త్వరగా కేసులను ఛేదించాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల పట్టణం తో పాటు, జిల్లాలో ప్రాపర్టీ నేరాలు జరుగాకుండా వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ పోలీస్ అధికారులతో వారి ఛాంబర్ లో సమావేశమై ప్రాపర్టీ నేరాలపై సమీక్షించారు. ప్రాపర్టీ నేరాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని , నేరాలు జరిగిన వెంటనే తగిన సాక్ష్యా ధారాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను త్వరగా చేదించాలనీ సూచించారు. ప్రాపర్టీ నేరాలలో జైలు నుంచి విడుదలయిన వారిపై, రిపిట్ ప్రాపర్టీ నేరస్థుల పై, గతంలో ప్రాపర్టీ నేరాలలో పాల్గొన్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో తరుచూ ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పెట్రోలింగ్‌తో పాటు రాత్రి సమయంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా సీసీ కెమెరాలు లేని చోట సీసీకెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆయా ప్రాంతాలలో విజి బుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, సర్ప్రైస్ వాహనాల తనిఖీ నిర్వహించా లని సూచించారు. కార్యక్రమంలో బాగంగా ఆయా షాప్స్‌లలో, వ్యాపార సము దాయాలలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ముఖ్యంగా గద్వాల్ పట్టణంలో ప్రాపర్టీ నేరాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల్, ఆలం పూర్ సీఐలు శ్రీనివాస్, రవి బాబు, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్ టౌన్, రూరల్ ఎస్సైలు కల్యాణ్ కుమార్, శ్రీకాంత్, ఎస్సైలు విజయ్ కుమార్, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సహకార వారోత్సవాలు



అయిజ రూరల్ : 71వ జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా అయిజ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆవరణలో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సహకార రంగం ద్వారానే రైతుల సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తుందని అన్నారు. దీన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి అన్ని రకాలుగా రైతుల కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నాబార్డ్ ద్వారా రైతులకు నేరుగా లబ్ధి చేకూరేవిధంగా పలు పథకాలను ప్రవేశపెట్టి రైతులకు దగ్గరయ్యే కార్యాచరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లేష్ సిబ్బంది జీవన్, భీమార్జున్ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, విజయ్, రాజు, భక్త ప్రహ్లాద్, కళావతి పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆవరణంలోని సరస్వతి కళావేదిక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థి బలగేరా మాజీ సర్పంచ్ శ్ నారాయణరెడ్డి హాజరై వేదికను ప్రారంభించారు. దాత ఈ సరస్వతి కళావేదిక నిర్మాణానికి అవసరమైన రూ.1,50,000లను నారాయణరెడ్డి అన్న పెద్ద హనుమంతురెడ్డి కుమారుడైన మాచర్ల పాఠ శాల పూర్వ విద్యార్థి సింగపూర్ దేశంలో మీడియా రంగంలో ఉన్నత స్థానంలో ఉన్న పటేల్ సుధాకర్ విరాళంగా అందచేశారు . ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల లోనే 1974 అకాడమిక్ ఇయర్‌లో పదవ తరగతి పూర్తి చేసానని బ్యాచ్ ఒకరు ఐఎఫ్ఎస్ పని చేసారని,సుధాకర్ సహాయంతో నిర్మించిన కళావేదిక ప్రారంభం చేయడం అనందంగా ఉందని, పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ ఏర్పాటుకు తన డాక్టర్ వంతు సహాయం చేస్తానన్నారు. అవసరానికి వెంటనే పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లకు రూ.10,000/- రూపాయలను ఇస్తున్నానని , అలాగే విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానంలో స్థిర పడాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలాంటి దాతల సహకారంతో విద్యార్థులకు సంస్కృతికా ఈవెంట్లు జరుపుకోవడానికి సౌలభ్యం ఏర్పాటు అయిందని సుధాకర్‌కు పాఠశాల తరపున ప్రతేక ధన్య వాదాలు తెలుపుతూ సర్వేపల్లి విగ్రహంకు రూ.10,000/- ఇచ్చిన నారాయణరెడ్డి కు ప్రతేకదాన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత మరో బాబాయ్ జలంధర్ రెడ్డీ , న్యూస్ రిపోటర్ రమేష్, తిమ్మప్ప, పాఠశాల ప్రాథమిక హెడ్మాస్టర్ రాంబాబు, విద్యార్థి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేదిలేదు..

- అంగడి బసవరాజు

నవతెలంగాణ-గట్టు

అక్రమ అరెస్టులకు భయపడేదిలేదని బీఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బసవరాజు అన్నారు. గురువారం మండలకేంద్రంలోవిలేకరులతో ఆయన మాట్లాడుతూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అక్రమంగా అరెస్టును తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకుల పట్ల కక్ష్య సాధిస్తుందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటుకు భూములు ఇవ్వడం ఇష్టంలేని రైతులు గత ఐదు నెలల నుంచి చెబుతున్న ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. ఫార్మా రైతులను, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

భౌతిక కాయనికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాస్ హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, ఎస్ రాము, రాజు నాయుడు, సామేలు, మాచర్ల లోకేష్ ,రవి, ఆంజనేయులు, తిమ్మప్ప, తాయప్ప, నల్లగట్ల రాముడు ఉన్నారు.